بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 22.03.2024 (Telugu)**

# హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం విజ్ఞానపూరిత ఉపదేశాల ఆధారంగా పవిత్ర ఖుర్ఆన్ ప్రాముఖ్యతలు, స్థాయి, గొప్పతనం, వైభవ ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 22.03. 2024 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

شَهْرُ رَمَضَانَ الَّذِیْٓ اُنْزِلَ فِیْهِ الْقُرْاٰنُ هُدًی لِّلنَّاسِ وَ بَیِّنٰتٍ مِّنَ الْهُدٰی وَ الْفُرْقَانِ ۚ فَمَنْ شَهِدَ مِنْكُمُ الشَّهْرَ فَلْیَصُمْهُ ؕ وَ مَنْ كَانَ مَرِیْضًا اَوْ عَلٰی سَفَرٍ فَعِدَّةٌ مِّنْ اَیَّامٍ اُخَرَ ؕ یُرِیْدُ اللّٰهُ بِكُمُ الْیُسْرَ وَ لَا یُرِیْدُ بِكُمُ الْعُسْرَ ۫ وَ لِتُكْمِلُوا الْعِدَّةَ وَ لِتُكَبِّرُوا اللّٰهَ عَلٰی مَا هَدٰىكُمْ وَ لَعَلَّكُمْ تَشْكُرُوْنَ ○

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం, సూరతుల్ బఖరహ్ సూక్తి 186 పఠించి దాని అనువాదం వినిపించిన తర్వాత హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. రమజాన్ నెల ప్రాముఖ్యతను తెలుపుతు మానవులకు గొప్ప మార్గదర్శకమైన పవిత్ర ఖుర్ఆన్ ఈ నెలలోనే అవతరించెనని ఈ సూక్తిలో అల్లాహ్ ఆలా తెలిపెను. ఈ గ్రంథంలో సమస్త విషయాలను క్రోడీకరించి, అన్ని మార్గదర్శకాలను అందించి, అల్లాహ్ తఆలా వైపు అడుగు వేసేందుకు సకల మార్గాలు చూపించి, షైతాన్ మార్గాలన్నిటి నుండి చైతన్యపరిచి, ప్రస్తుత, భవిష్యత్తులో ఎదురయ్యే అంశాలన్నిటి గురించి మార్గదర్శకం చేసి, వాటి ప్రమాదాల నుండి జాగరూకపరచి, వాటి నుండి తప్పించుకొనుటకు మార్గాలను చూపించి, అన్యారాధన నుండి చైతన్యపరచి దాని నుండి తప్పించుకొను పద్ధతులను నేర్పించెను. సారాంశమేమనగా ప్రస్తుత లేదా మాజీ లేదా భవిష్యత్తులో అవసరమగు విషయాలన్నిటిని పవిత్ర ఖుర్ఆన్‌లో ప్రస్తావించి, అల్లాహ్ తఆలాతో అనుబంధం పెంచుకొనుటకు మరియు సన్మార్గంను అనుసరించు మార్గాలన్నిటిని ఈ పరిపూర్ణ, సంపూర్ణ శాసనంలో అల్లాహ్ తఆలా ప్రస్తావించెను.

ఈ గొప్ప గ్రంథంను తమ జీవిత కార్యాచరణగా చేసుకున్నవారు అదృష్టవంతులు. దీనిని ఆచరించ వలెను, తమ ఇహ పరలోకంను చక్కదిద్దుకోవలెను, సత్యంపై స్థిరంగా ఉండవలెను. తద్వారా అల్లాహ్ తఆలా తమ దాసుల పట్ల అనురాగాలతో కూడిన వ్యవహార దృశ్యములను కూడ దిర్శంచగలరు. రమజాన్ మాసపు ప్రాముఖ్యత ఇది. ఇదే నెలలో అల్లాహ్ తఆలా సంపూర్ణ శాసనంను మన కొరకు అవతరింప జేశాడు. ఈ గ్రంథంలో మనకు ఉపవాసాల ప్రాముఖ్యత, ప్రార్థనల పద్ధతులను నేర్పించారు. మనం ఈ పరిపూర్ణ మార్గదర్శనం గురించి తెలుసుకోనంత వరకు, దానిని తమ జీవిత కార్యాచరణగా మార్చుకోనంత వరకు మనకు రమజాన్ ప్రాధాన్యత తెలియనే తెలియదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుడు, వాగ్దత్త మసీహ్, మహ్దీ ఈ విషయపు అవగాహన మనకు

కల్పించినందుకు మనమెంతో అదృష్టవంతులం. ఇందుకు మనం వారి (అ) పుస్తకాలు, విశ్లేషణలను పఠించవలసిన అవసరమున్నది. తద్వారా మనం ఈ అద్భుత శాసనం, మార్గదర్శకంను అర్థం చేసుకొని, దానిని ఆచరించగలం.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. రేపు మసీహ్ మౌఊద్ దినోత్సవం సందర్భంగా మనం ఎంతో పకడ్బందీగా సమావేశాలు మొదలగు వాటిని కూడ నిర్వహిస్తాము. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి, అల్లాహ్ తఆలా వాగ్దానం మేరకు హ్రజ్రత్ మసీహ్ మౌఊద్ (అ) ఆగమనం గురించి ఉపన్యాసాలు చేయబడతాయి. కాని ఇంతటితో విశ్వాసం పెరుగుటకు సరిపెట్టుకోకూడదు. హ్రజ్రత్ మసీహ్ మౌఊద్ (అ) మనకు పవిత్ర ఖుర్ఆన్ నిధిని ప్రసాదించారు. దానిని చదువుట, దానిని ఆచరించుట, దానిని తమ జీవిత కార్యాచరణగా చేసుకొనుట ఎంతో ముఖ్యమైన అంశం. ఇలా చేయనిదే మన విశ్వాసం సంపూర్ణం కాదు. రమజాన్‌లో ఉపవాసాలు ఉండుట, ఫర్జ్ నమాజులను క్రమం తప్పకుండా సలుపుట లేదా కొన్ని అదనపు ప్రార్థనలు చేయడంతోనే రమజాన్ హక్కు చెల్లించినట్లు కాదు. పవిత్ర ఖుర్ఆన్‌ను చదువుట, దాని ఆదేశాలను అన్వేషించి వాటిని ఆచరించుట కూడ చాలా ముఖ్యమే. తద్వారా మనం అల్లాహ్ తఆలా గుణాలు దయామయుడు, కరుణామయుడు అయిన దేవుని సంకేతాలతో ప్రయోజనం పొందగలం. ఇందుకు హ్రజ్రత్ మసీహ్ మౌఊద్ (అ) అనేక ఉపదేశాలు, రచనాలను చదివి, వాటిని ఆచరించి మనం నిజమైన రీతిలో పవిత్ర ఖుర్ఆన్ నుండి లబ్ది పొందినవారం కావచ్చును.

రమజాన్‌లో ప్రత్యేకంగా కనీసం ఒక్కసారైనా ఒక పార (భాగం) ను పఠించవలెను. తద్వారా పవిత్ర ఖుర్ఆన్‌ను ఒకసారి పూర్తిగా పఠించగలం. అప్పటి వరకు అవతరించిన పవిత్ర ఖుర్ఆన్ మొత్తంను రమజాన్‌లో ఒకసారి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు హ్రజ్రత్ జిబ్రాయీల్ పూర్తి గా చదివించేవారు. చివరి సంవత్సరంలో పవిత్ర ఖుర్ఆన్‌ను పూర్తిగా రెండు సార్లు చదివించారు. కావున ప్రతి ఒక్కరు పవిత్ర ఖుర్ఆన్ పఠన ప్రాముఖ్యతను ప్రత్యేకంగా గుర్తుంచుకోవలెను. హ్రజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం شَهْرُ رَمَضَانَ الَّذِيْٓ اُنْزِلَ فِيْهِ الْقُرْاٰنُ هُدًى لِّلنَّاسِ సూక్తి విశ్లేషణలో ఇట్లు ఉపదేశించారు. ఇదొక్క వాక్యంతోనే రమజాన్ గొప్పతనం తెలుస్తుంది. హృదయ జ్యోతి కొరకు ఈ నెల చాలా గొప్ప నెల అని సూఫీలు వ్రాశారు. ఇందులో తరచుగా సువార్తవాణీలు అందుతాయి. నమాజ్ ద్వారా ఆత్మ పవిత్రమగుతుండగా ఉపవాసం ద్వారా హృదయం ప్రకాశిస్తుంది. ఇంకా ఇట్లనిరి. నేను ఖుర్ఆన్ అనే పదం గురించి ఆలోచించాను. ఈ పవిత్ర పదంలో ఒక అద్భుత భవిష్యవాణి గలదని నాకప్పుడు తెలిసింది. అదేమనగా అదొక్కటే ఖుర్ఆన్ అనగా పఠించదగ్గ గ్రంథం. ఒకప్పుడు మరికొన్ని గ్రంథాలు కూడ పఠించుటలో దీనికి తోడగును...అందుకే ఇక మిగతా పుస్తకాలన్నిటిని వదిలి పెట్టండి. రాత్రింబవళ్లు దైవ గ్రంథంనే చదవండి. పవిత్ర ఖుర్ఆన్‌ను చదువుట, గ్రహించుటలో మన జమాఅత్ మనసావాచా నిమగ్నం కావలెను. హదీసులలో లీనమవడంను విడిచిపెట్టండి.

ఇప్పుడు పవిత్ర ఖుర్ఆన్ ఆయుధంను పట్టుకోండి, తద్వారా మీకు విజయం లభించును. ఈ జ్యోతికి ఎదురుగా ఎలాంటి చీకటి నిలువలేదు. పవిత్ర ఖుర్ఆన్ అనుసారం నడుచుకొన్నవారే

సఫలమైతారు. పవిత్ర ఖుర్‌ఆన్‌ను విడిచినచో సఫలం అసాధ్యం, కష్టమైన విషయం. అనుచరులను ఆదర్శంగా తీసుకోండి. చూడండి! వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఆచిరంచి, ధర్మంనకు ప్రాపంచికంపై ప్రాధాన్యత ఇచ్చినప్పుడు అల్లాహ్ తఆలా వారితో చేసిన వాగ్దానాలను పూర్తి చేసెను. ఇంకా ఇట్లనిరి. ముస్లింలు పవిత్ర ఖుర్‌ఆన్ వైపు దృష్టి సారించనంత వరకు వారిలో విశ్వాసం ఏర్పడదు. వీరెన్నడు ఆరోగ్యవంతులుగా ఉండరు. గతంలో వచ్చిన మార్గాన మాత్రమే గౌరవం, ప్రగతి లభించును. కావున విశ్వాసం, ఆచరణలో కూడ ప్రగతి ప్రాపంచికులను అనుసరించడంతో లభించక పవిత్ర ఖుర్‌ఆన్ ఆచరణతో లభించును. హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ) ఇట్లనిరి. ఎవరైతే సహృదయంతో అల్లాహ్ తఆలాను విశ్వసిస్తారో, అతని పవిత్ర గ్రంథంను ఆచరిస్తారో, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విధేయత వహిస్తారో అల్లాహ్ తఆలా అతనికి లెక్కలేని శుభాలను అందించును. ఈ ప్రాపంచిక వరముల కంటే చాలా గొప్ప శుభాలు అందించబడును. వాటిలోని ఒకటి పాపముల క్షమాపణ. అనగా పాపములు క్షమించబడతాయి. ఇతరులకు ఈ వరం గురించి ఏమాత్రం తెలియదు. ఇట్లనిరి. నా మాటలను పూర్తి శ్రద్ధతో వినండి, వాటిని మనసులో దాచుకోండి, వాటిని నామమాత్రంగా వినలేదని, వాటి ప్రభావం తాత్కాలికం కాక గట్టి ప్రభావం పడినట్లు మీరు ఆచరణతో చూపించండి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇక్కడ కూర్చొని విన్నంత వరకు మాత్రమే ప్రభావం ఉండక తర్వాత కూడ దీనిని ఆచరించవలెను. పవిత్ర ఖుర్‌ఆన్‌ను పఠించడమే ఆచరణ ఆనబడును. రమజాన్‌లో ఈ అలవాటు చేసుకోండి. అనంతరం జీవితంలో శాశ్వత భాగంగా చేసుకోండి. అనంతరం దాని బోధనను ఆచరించువారు కావలెను.

మనం పవిత్ర ఖుర్‌ఆన్‌లో మార్పులు చేస్తున్నామని అహ్మదీయులను ఇతరులు నిందిస్తుంటారు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. పవిత్ర ఖుర్‌ఆన్ ఆకాశ శాసనం, మోక్షంనకు కారణం. మనం దీనిలో మార్పులు చేసినచో ఇది తీవ్రమైన పాపమగును. మనం యూదులు, క్రైస్తవులను ఇదే విషయంలో విమర్శించి, పవిత్ర ఖుర్‌ఆన్‌లో దానిని సమంజసంగా భావించినచో ఆశ్చర్యం కలుగును. వాస్తవంగా మార్పులు చేర్పులకు గురైన తమ గ్రంథాల గురించి క్రైస్తవులు మార్పులు చేర్పుల విషయం రుజువు కావద్దని ప్రయత్నిస్తుండగా మనం మాత్రం స్వయంగా మార్పుల గురించి ఆసక్తి చూపుతున్న విషయం నాకు మరింతగా ఆశ్చర్యం కలిగిస్తుంది.

వారు (అ) ఇట్లనిరి. దేవుని కొరకు తమ మనసుతో యుద్ధం చేస్తున్న వారికి శుభాకాంక్షలు. తమ మనసు కొరకు దేవునితో యుద్ధం చేస్తూ, దేవునితో ఏకీభవించనివారు దురదృష్టవంతులు. తమ మనసు కొరకు దేవుని ఆదేశంను దాటవేసిన వ్యక్తి ఆకాశంలో ఎన్నటికి ప్రవేశించడు. కావున పవిత్ర ఖుర్‌ఆన్‌లోని ఒక్క బిందువు లేదా పదం మీకు వ్యతిరేకంగా సాక్ష్యమివ్వకుండా మీరు కృషి చేయండి. లేనిచో మీరు దానితో పట్టుబడతారు. ఎందుకనగా చిన్న పాపం కూడ శిక్షార్హమే. సమయం తక్కువున్నది. పనులు అంతులేకుండా ఉన్నాయి. వేగంగా నడవండి. సాయంత్రం కావస్తుంది. ప్రవేశ పెట్టబోయే దానిని చక్కగా పరిశీలించుకోండి. ఏదేని లోపం ఉండకుండా చూడండి. లేనిచో వ్యర్థమైన వస్తువును ఆస్థానంలో ప్రవేశపెట్టలేనిదిగా మిగిలిపోవచ్చును.

పవిత్ర ఖుర్ఆన్‌ను సరియైన రీతిలో అర్థం చేసుకొనుటకు, దానిని ఆచరించుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! మనం ఎల్లప్పుడు అల్లాహ్ తఆలాకు కృతజ్ఞత తెలుపుకోవలెను. మనం కేవలం రమజాన్‌లోనే కాదు ఎల్లప్పుడు పవిత్ర ఖుర్ఆన్ బోధన మేరకు తమ జీవితంను గడుపుకోవలెను. ఇలా జరిగినప్పుడే మనం హ్రజత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం బైఅత్ హక్కు చెల్లించుటకు ప్రయత్నించినవారమని మనం చెప్పుకోగలం. ఈ రమజాన్‌లోనే కాక తర్వాత కూడ మనం పవిత్ర ఖుర్ఆన్ బోధనతో ప్రయోజనం పొందుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

దుఆలలో పాలస్తీనీయులను కూడ గుర్తుంచుకోండి. యుద్ధంతో పాటు ఆకలి, వ్యాధితో ఇప్పుడు పిల్లలు, అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇది ఇజ్రాయీలీ ప్రభుత్వ కఠినత్వం, మొండితనం వలన ఏర్పడిన కరువు, ఆకలి, ఆపద అని ఇప్పుడు యు.ఎన్. సంస్థలు కూడ వ్యాఖ్యానిస్తున్నాయి. మార్గాలు తెరుచుకున్నచో లేదా సహాయం త్వరగా అందినచో ఇప్పటికి స్థితి మెరుగుపడవచ్చును. ఇలాగే సూడాన్ ప్రజల కొరకు కూడ దుఆ చేయండి. అల్లాహ్ తఆలా వీరి నాయకులు, అధికారులకు తెలివి తేటలు ప్రసాదించుగాక! అక్కడ కూడ ఆకలి, వ్యాధితో ప్రజలు మరణిస్తున్నారు. స్వంత ప్రజలే స్వదేశీయులపై దౌర్జన్యం చేస్తున్నారు. ఇదంతా తుచ్ఛ కోరికల వలన జరిగింది. పవిత్ర ఖుర్ఆన్ బోధనను విస్మరించారు. అల్లాహ్ తఆలా తరపున ఈ కాలంలో అవతరించిన వ్యక్తిని వీరు నిరాకరిస్తున్నారు. ఇదే విధంగా ఇతర చాలా ముస్లిం దేశాల పరిస్థితి ఉంది. అక్కడ కూడ చాలా బాధాకరమైన పరిస్థితి ఉంది. ప్రభుత్వాలు తమ ప్రజలను హింసిస్తున్నాయి. ప్రజలు పరస్పరం వాదులాడుకుంటున్నారు. అల్లాహ్ తఆలా వారిని కరుణించుగాక! పాకిస్తాన్‌లో మన అహ్మదీ ఖైదీలున్నారు. వారి కొరకు కూడ దుఆ చేయండి. యెమెన్‌లో ఖైదీలున్నారు. వారి కొరకు కూడ దుఆ చేస్తు ఉండండి. పాకిస్తాన్‌లో సాధారణ పరిస్థితుల కొరకు కూడ దుఆ చేయండి. అల్లాహ్ తఆలా అహ్మదీయులను రక్షించుగాక!

హుజూరె అన్వర్ చివర్లో (1) గౌ॥ డా॥ జహీరుద్దీన్ మన్సూర్ గారు ఆఫ్ అమెరికా 'వీరు హ్రజత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం, హ్రజత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ (రజి) నవాసా (ముని మునమడు), హ్రజత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) నవాసా (మనుమడు.). (2) గౌ॥ హసన్ ఆబిదీన్ ఆఘా గారు ఆఫ్ కెనడా, గౌ॥ ఉస్మాన్ హుసేన్ ముహమ్మద్ ఖైర్ గారు ఆఫ్ సవూది అరబ్ (3) గౌ॥ ముహమ్మద్ జుహ్రాబీ గారు ఆఫ్ అల్‌జజాయిర్ (4) గౌ॥ సయీద్ అహ్మద్ వడాయిచ్ గారు ఆఫ్ రబ్వా (5) గౌ॥ షహ్‌బాజ్ గోందల్ గారు ఆఫ్ హాలాండ్ మరణ వార్త తెలిపి వారి సద్గుణాలు, వారి జమాఅత్ సేవలను ప్రస్తావించి, జుమా నమాజ్ తర్వాత వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించారు.

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّاٰتِ اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*